సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 06, జూన్ 2024 పేజీలు - 8


# పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత



**నల్గొండ జిల్లా బ్యూరో**

మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షన అత్యంత కీలకమని ఈ అంశంలో అందరు సమిష్టి బాధ్యత వహించాలని భాతర ఆహార సంస్థ నల్గొండ డివిజినల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. రసాయన ఎరువల వల్ల భూసారం గణనీయంగా తగ్గి, మృత్తికా క్రమక్షయం జరిగి లోతట్టు ప్రాంతాల్లో వరదలు వంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని వాని నివారణకు ప్రతి పౌరుడు తన వంతుగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు రఘుపతి, కెవెన్‌కె ప్రసాద్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 27,46,342.



# ప్రారంభమైన ఎమ్మెల్సీ కౌంటింగ్

## ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరిచందన

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పై బుధవారం వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతున్న అనిశెట్టి దుప్పలపల్లి గోదాము వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైందని, ప్రస్తుతం బ్యాలెట్ పేపర్స్ బండిల్స్ కట్టె ప్రక్రియ కొనసాగుతున్నదని, బండిల్స్ కట్టే ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తవుగానే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలవుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఒక్కో హాల్లో 24 టేబుల్‌లో చొప్పున నాలుగు హాల్లో ఈసారి 96 టేబుల్స్ ఏర్పాటు చేశామని, ఒక్కో టేబుల్‌కు 500 చొప్పున ఒక రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సందర్భంలోనే చెల్లిన ఓట్లను, చెల్లని ఓట్లను వేరు చేసి లెక్కిస్తారని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు 7 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందని,మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలనట్టయితే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సైతం ఇదే పద్ధతిలో కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ ఎం ఎల్ సి ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని ర్యాంకులకు చెందిన 800 మంది పోలీసులు కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తులో పనిచేస్తున్నారని తెలిపారు. ఒక్కో కౌంటింగ్ హాల్ వద్ద డీఎస్పీ ర్యాంక్ అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఇదే భద్రత కొనసాగుతుందని తెలిపారు.



**రాత్రి 8.30 అందించిన సమాచారం**

కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక్యం, ఇప్పటివరకు లెక్కించిన ఓట్లలో తీన్మార్ మల్లన్న లీడ్. సెకండ్ ప్లేస్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి. కాంగ్రెస్ 2167, బిఆర్ఎస్ 1573, ఇప్పటివరకు 594 లీడ్‌లో ఉన్న మల్లన్న. ఈ ట్రెండ్స్ ఇలానే కొనసాగుతునాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్న మల్లన్న. ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్, చెల్లని ఓట్లు కూడా చాలా పడినట్టు సమాచారం.



# బడిబాట కార్యక్రమమును విజయవంతం చేయాలి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే

భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఈనెల 6వ తేది నుండి 19వ తేది వరకు జరుగు బడిబాట కార్యక్రమమును విజయవంతం చేయాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే. ఈ సందర్భంగా మాటలాడుతు ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అందుకోసం గ్రామాలలో విద్యార్థులను గుర్తించాలని, ప్రభుత్వ బడులలో చేర్పిస్తే ప్రభుత్వం అందిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యను తల్లిదండ్రులకు వివరించాలని తెల్పారు.ఆదర్శ పాఠశాలల కమీటిలతో కలసి అర్హత కలిగిన తరగతులలో వారిని తిరిగి చేర్పించేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం అందిస్తున్న ఉచితంగా పాఠ్య పెస్తకాలు, వసతి, భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులు గురించి తల్లిదండ్రులకు వివరించాలని తెల్పారు. ఆశా, అంగన్‌వాడీ, స్వయం సహాయక, మహిళ సమాఖ్యల సమన్వయంతో ఇంటింటి ప్రచారంతో ఈనెల 6 నుండి 11వ తేది వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు తిరుగుతు విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెల్పారు. 8వ తేది నుండి 10వ తేది వరకు ప్రతి గ్రామములోని అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులలో ప్రభుత్వం కల్పించే వసతులను వివరించాలని సూచించారు.11వ తేదిన జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేయాలని,12వ తేది నుండి 19వ తేది వరకు బడిబాట నిర్వహించాలని కోరారు. 12వ తేదిన అన్ని ప్రభుత్వ పాఠశాలలను స్వాగత దినోత్సవంగా ముస్తాబు చేయాలని, పండుగ వాతవరణంలాగున తయారు చేసి, రంగోళి లాంటి కార్యక్రమాలని నిర్వహించాలని తెల్పారు.13వ తేదిన తరగతిల వారిగా విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లను, చార్ట్సును ప్రదర్శించి ,తరగతుల గదిని డెకరెట్ చేయాలని తెల్పారు.14వ తేదిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమము నిర్వహించాలని తెల్పారు. గ్రామాలలో, అవాసాలలో ఏలాంటి విద్యార్థులు ఉండ కుండ చూడాలని తెల్పారు. తరగతి వారిగా మొక్కలను నాటే కార్యక్రమమును నిర్వహించాలని తెల్పారు. ప్రభుత్వ బడులలో ఇంగ్లీష్ మీడియం కూడ ప్రవేశ పెట్టిన విషయంను తల్లిదండ్రులకు వివరించాలని తెల్పారు.19వ తేదిన విద్యార్థులకు క్రీడా హెూత్సవంను నిర్వహించి అ రోజు విద్యార్థులకు కబడ్డి, ఖోఖో, వాలిబాల్,ఫుట్‌బాల్ తదితర ఆటల పోటీలను నిర్వహించాలని తెల్పారు. అందుకు సంబందించిన అయా శాఖలు కృషి చేయాలని తెల్పారు. గ్రామాలలో గ్రామ పంచాయితి సిబ్బందితో, మున్సిపాలిటిలలో పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించుకోవాలని తెల్పారు. బడులు పరిశుభ్రత వాతవరణం కల్పించే విధంగా చూడాలని కోరారు.

# నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

## ఎస్పీ రాహుల్ హెగ్డే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అరవపెల్లి పోలీసుల ఆధ్వర్యంలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నా మూటాను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపినారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాల వివరాలను తెలియజేస్తూ మాట్లాడినారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఒక ఇంట్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న సమాచారం అందిన వెంటనే జిల్లా టాస్కోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో ఆ ఇంటి పై రైడ్ చేయగా దాదాపు 125000 రూపాయల విలువ గలిగిన 52 కేజీల నకిలీ పత్తి విత్తనాలను, 350000 రూపాయల విలువ గలిగిన 300 లీటర్ల నిషేధిత గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా అరవపల్లి మండలంలోని కోడూరు గ్రామంలో 66000రూపాయల విలువ కలిగిన 22 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ రెండు కేసులలో ముగ్గురు నిందితుల ను అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపినారు. నిందితులపై పిడి యాక్ట్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఎవరికైనా నకిలీ విత్తనాలు అమ్మిన సమాచారం తెలిస్తే 8712686026 వాట్సాప్ నెంబర్ కు సమాచారం అందించిన వాళ్ల పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ నకిలీ విత్తనాల సీజ్ చేసిన కేసులో బాగా పనిచేసిన అధికారులను సిబ్బందిని అభినందించారు. నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తూ విక్రయించిన వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో డీఎస్పీ రవి, నాగారం సిఐ రఘువీరారెడ్డి, ఎస్సైలు సత్యనారాయణ, యాకూబ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేకు కట్ చేసి అన్నదానం చేసిన టీడీపీ నాయకుడు

వివరాలు 8లో

సూర్య



### భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి

# బారి మెజారిటీతో గెలుపొందడం హర్షనీయం

### వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి

### - మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వేదిరే మేఘారెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం హర్షినీయమని వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి అన్నారు. బుదవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా మునుగోడు మండలం కొంపెల్లి గ్రామ అభివృద్ధికి మీ వంతుగా సహాయ సహకారాలు అందించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించిన ఎంపీ కొంపల్లి గ్రామ అభివృద్ధికి తప్పకుండా తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ

### – పుష్పగుచ్చంతో చామలను అభినందించిన మునుగోడు ఎమ్మెల్యే దంపతులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించి ఎంపిగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి బుదవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా భువనగిరి లోక్‌సభ సభ్యులుగా గెలుపొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డినీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి దంపతులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చంతో అభినందించారు.

# రఘువీర్ రెడ్డి ఎంపీగా గెలిచిన సందర్భంగా కృతజ్ఞతలు

### నరేంద్ర ప్రసాద్ దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి 5 లక్షల పై చిలుకు ఓట్లతో గెలిచిన సందర్భంగా కురుమేడు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండలానికి అధిక నిధులు తీసుకువచ్చి మండల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన ఎంపీనీ కోరారు.

# వంగూరి కృష్ణ సేవలు మరువలేనివి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు వంగూరి కృష్ణ సేవలు మరువలేనివని యువజన సంఘం సభ్యులు అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నేతాజీ యువజన సంఘం, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో వారి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను, గత స్మృతులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బొడిగె లింగం గౌడ్, మక్తాల వెంకటేష్ గౌడ్, తడక గౌరీ శంకర్, కోశాధికారి డబ్బికార్ సాహెష్, సీనియర్ సభ్యులు బోడ సత్యనారాయణ, కర్నాటి అరవింద్, పోతగల దానయ్య, వేముల పాండు, హరి శంకర్, నాగరాజు, రామ్ నరసింహ, సుధాకర్, తండ రమేష్, కట్కూరి పాండు, వంగూరి రాజు, వంగూరి పాండు,సుభాష్ కార్యవర్గ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సన్నిధిలో 17వ వార్షికోత్సవాలు

### ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### చైర్మన్ మంచికంటి ధనంజయ గుప్తా



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధిలో 17వ వార్షికోత్సవ సందర్భంగా సాయి మందిరము ముస్తాబవుతుంది. సాయి సన్నిధిలో ఈనెల 7, 8, 9 తేదీల్లో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మంచికంటి ధనంజయ గుప్తా, ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ చింతపల్లిలో భక్త చింతామణిగా వెలిసి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ సాయి సన్నిధిలో 17వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఏడో తేదీ శుక్రవారం ఉదయం షోడశ బుజ వినాయక గౌరీ పూజ, దేవ పుణ్య హవాచనం, ధ్వజారోహణము, గోపూజ, అఖండ దీప స్థాపన, దీక్ష కంకణ ధారణ, పంచగవ్యప్రాసన, మండపారాధనలు, యాగశాల ప్రవేశము, అగ్నిప్రతిష్ట, సహస్ర మోదక లక్ష్మీ గణపతి నవగ్రహ హెూమము, పూర్ణాహుతి, ఎనిమిదో తేదీ శనివారం మండపారాధన పూజలు తీర్థప్రసాదాలు, గండబేరుండ లక్ష్మీనరసింహ హెూమం, అనంతరం పూర్ణాహుతి ఉంటుందని ఆలయ ట్రస్టు సభ్యులు తెలిపారు. చివరి రోజు 9వ తేదీ ఆదివారం ఉదయం మండపారాధనలు ,మూలమంత్ర సంపుటికరణ సహిత విజయ చాముండేశ్వర హెూమం, అనంతరం పూర్ణాహుతి, ఉదయం 11 గంటలకు శ్రీ సాయినాధునికి మహాబలాభిషేకం అష్టోత్తర శత కలశాల మంత్రజలములతో అభిషేకం, అనంతరం శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహెూత్సవం. సాయంత్రం 6 గంటలకు సాయినాధుని శోభ యాత్ర, శ్రీ మొక్కపాటి బ్రహ్మం మాస్టర్ నేతృత్వంలో సుశిక్షితులైనట్టి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసినట్టు వారి శిష్య బృందాలు కోలాటాలు, భజనలతో, విద్యుత్ దీపకాంతులతో, దివ్యాలంకృత శకటంపై రాజాధిరాజు యోగి రాజు త్రిలోక పాలకుడైన సాయినాధుడి శుభ యాత్ర వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు ప్రతి నిత్యము ఉదయం అల్పారము మధ్యాహ్నాము నారాయణ సేవ పేరున మహన్నదానం సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. శ్రీ నందనామాచారి, శేఖర్ గోవిందు గిరిలచే భక్తి సంగీత సేవ జరుగుతున్నట్లు తెలిపారు. 360 పై గోమాతలను సందర్శించి ముక్కోటి దేవతలను సందర్శించిన సంతృప్తిని పొందండి అని చైర్మన్ ధనుంజయ గుప్తా, ఆలయ ట్రస్ట్ సభ్యులు కే.వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, టి.శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

### ఆదుకోవాలంటూ

# వృద్ధురాలి కన్నీటి ఆవేదన

### వృద్ధులకు సేవ చేస్తే దైవానికి సేవ చేసినట్లు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : వృద్ధులకు సేవచేస్తే దైవానికి సేవ చేసినట్లు అవుతుందన్నారు పెద్దలు, కానీ ఇప్పుడు తల్లితండ్రులే పిల్లలకు భారమవుతున్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట ఇలా సమస్య అరుదుగా చూస్తూనే ఉన్నాము. కానీ ఇక్కడ వృద్ధురాలే ఒంటరి జీవితాన్ని గడుపుతుంది. చింతపల్లి మండలంలోని తీర్మాలాపురం గ్రామంలో చెట్టిపల్లి ముత్తమ్మ వృధ్యాపంతో కొట్టుమిట్టాడుతుంది. ముత్తమ్మ భర్త వెంకయ్య గత 18 సంవత్సరాల క్రితం ఆరోగ్యం బాగలేక మృతి చెందాడు. దీంతో ముత్తమ్మ దుక్కుతోచని ఉండిపోయింది. ఉన్న కూతురుని గత 20 సంవత్సరాల క్రితం వివాహం చేసి అత్తోరింటికి పంపింది. కానీ కొన్నాలకే ముత్తమ్మ భర్త మరణించడంతో అనాధగా మిగిలింది. ఉన్న భర్త కట్టిన తాటికమ్మల గుడిసేలోనే జీవినం సాగిస్తోంది. కానీ కాలం కన్నెర్ర చేసింది. ఉన్న కొద్దిపాటి గుడిసె అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో వానోస్తే లోడలోడ, గాలొస్తే గలగల అన్నట్లుగా మారింది. పని చేయడానికి శరీరం సహకరించదు, ఉండటానికి ఇల్లులేదు, తిందామన్న చేతిలో పైసలు లేవు ఇలా చెప్పుకుంటూ పోతే ఆ వృద్ధురాలి బాధ వర్ణతీతంగా ఉంది. వచ్చే పించన్ డబ్బులతో ఆరోగ్యం చూపించుకోవడం కోసం మందులకె సరిపోవు మరి జీవనం సాగించడం ఎలా అంటూ వృద్ధురాలు ముత్తమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు వృద్ధురాలికి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఈనెల 15,16,17 తేదీల్లో మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ మోడీరెండు దఫాలు ప్రధానిగా పరిపాలన చేసి అనుసరించిన విధానాల మూలంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన ప్రతిష్ట మసకబారిందన్నారు. మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేసిన మోడీని అయోధ్యలో వెనక్కి కొట్టడం శుభ పరిణామం అన్నారు. 400 సీట్లు వస్తాయని విస్తృత ప్రచారం చేసిన మోడీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ కూడా రాలేదన్నారు. దేశంలో తనకు ఎదురు లేదని అధిక సీట్లతో అధికారంలోకి వస్తావని విర్రవీగిన మోడీకి దేశ ప్రజలు తగిన తీర్పునిచ్చారని అన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలతో దేశంలో బిజెపి వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు పార్టీ నాయకులను కార్యకర్తలను చైతన్యం చేయడం కోసం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాలకు చైతన్యానికి కేంద్రబిందువైన పెన్‌పహాడ్ మండలంలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల వారు ఇచ్చేసి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల నాయకులు నెమ్మాది అడివయ్య, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, కొండమిది రాములు,నెమ్మాది లక్ష్మమ్మ, ఇరుగు రమేష్, బుచ్చి రాములు, గోపాల్ దాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామపంచాయతీలో ఆవు చెరువు అమృత్ సరోవర్ ట్యాంకు మీద ప్రపంచ పర్యావరణ దినోత్సవం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. ప్రజలు చైతన్యవంతులై మొక్కలు కాపాడుకోవాలని సూచించారు. జిల్లాను సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత, తడి పొడి చెత్త వేరు చేయుట, తడి పొడి చెత్తతో కంపోస్టు ఎరువులు సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకోవాలని నీటి సంరక్షణ గురించి భూమి విలువల గురించి భూమిని ఎలా కాపాడుకోవాలి మొక్కలు ఎలా నాటాలి పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి అని విషయాల గురించి అందరికీ అవగాహన కల్పించినారు. ముందుగా హరితహారంలో పెంచుతున్న మొక్కల నర్సరీని పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు, ఏపీవో రవి, టీఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు బేగం ఉపాధి కూలీలు రైతులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించిన పి.నర్సిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : క్రీస్తు పూర్వం 3400 సంవత్సరాల క్రితం భారత దేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన యుద్ధ కళ కరాటే అని, కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రానిస్తారని ఎంవియన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి అన్నారు. బుదవారం స్థానిక ఎంవియన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, ఆరోగ్యంతో పాటుగా చదువులో రాణిస్తు, జీవన నైపున్యాలు పెంపొందించుకొని సకల కళలలోనూ రానిస్తారని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యార్థులుగా ఎదగడం ద్వారా అభ్యుదయ కర సమాజాన్ని నిర్మించ గలమన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు కరాటే, ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసికంగా పరిపక్వత చెందుతారన్నారు. ఆ విద్యార్థులే అన్ని రంగాల్లో వికసిస్తారని తెలిపారు. మా విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో గతంలో గ్రూప్-2, ఎస్.ఐ, కానిస్టేబుల్ కోచింగ్ ఇచ్చి సలహాలు, సూచనలు చేసినామని గుర్తు చేశారు. ఉచిత కరాటే శిక్షణను రెగ్యూలర్‌గా నిర్వహిస్తున్నామని ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించారని అన్నారు. దీనిని మరింత విస్తరించేందుకు ఎక్కువ మంది విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణను ఇప్పిస్తామన్నారు. ఉచితంగా నిర్వహిస్తున్న పోటి పరిక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు గ్రంధాలయం, స్టడీ హాల్‌ను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జపాన్ కరాటే అసోసియేషన్ దక్షిణ భారత రాష్ట్రాల చీఫ్ ఎగ్జామినర్ సెన్సాయి ఆర్ సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ కరాటే ఒలంపిక్‌లో, స్పోర్ట్స్ అథరిటీలో భాగం అయినందున విద్యార్థులకు ఉపయోగకరంగా ఉటుందని అన్నారు. కావున తల్లిదండ్రులందరు తమ పిల్లలను కరాటే శిక్షణకు పంపించాలని కోరారు. ఆగస్టు నెలలో నల్లగొండ జిల్లా నకిరేకల్ లో రాష్ట్రస్థాయి కరాటే పోటీలను మరియు జనవరిలో అంతర్జాతీయ కరాటే పోటీలను హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల స్కూల్ గేమ్స్ లో భాగంగా కరాటే ఉంటుందన్నారు. అందుకే విద్యార్థులకు కరాటే కూడా ఒక క్రీడగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ కరాటే నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు కె.నగేష్, సాగర్, పవన్ కళ్యాణ్, నిఖిల్, విష్ణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చక్కటి అవకాశం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులకు గాను ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగం కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ ఆర్.లక్ష్మి బుధవారము ప్రకటనలో తెలిపారు. కోర్సుల వివరాలు డాటా ఎంట్రీ ఆపరేటర్ ,ఎంఎస్ ఆఫీస్ , కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ కి మూడున్నర నెలల కాల పరిమితి, విద్యార్హత ఇంటర్మీడియట్, అకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీ మూడున్నర నెలల పరిమితి ,విద్యార్హత బీకాం, ఆటోమొబైల్ మరియు టూవీలర్ సర్వీసింగ్ మూడున్నర నెలల కాలపరిమితి, సెల్ఫోన్ ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ నాలుగు నెలల కాలపరిమితి , విద్యార్హత పదవ తరగతి,విద్యార్హత పదవ తరగతి, ఎలక్ట్రీషియన్ ఐదు నెలల కాల పరిమితి , విద్య అర్హత పదవ తరగతి, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ మరియు సర్వీస్ కాలపరిమితి ఐదు నెలలు,విద్యార్హత పదవ తరగతి ఉండాలని అర్హత గల 18 నుండి 30 సంవత్సరాలు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్ ,2 పాస్ పోర్ట్ ఫోటోలు ,ఆధార్ కార్డు లతో జూన్ 12న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని వారు తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి కూడా కల్పించనున్నట్లు వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# గ్రామ పంచాయతీ నుంచి నోటీసులు ఇచ్చి పది రోజులు

## లేబర్ కాలనీపై నోటీసులు, స్కూల్ కొలతలపై ఆరా ఎప్పుడు ? ఎంక్వయిరీ కాకుండానే పైరవీదారుల నుంచి ఫోన్లు ఎంక్వయిరీ సక్రమంగా జరిగేనా ?

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః చింతలపాలెం మండల కేంద్రంలో అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ టాక్స్‌ల ఎగవేత కథనాలలో భాగంగా మండల పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ అధికారులతో కలిసి ఫ్యాక్టరీ లేబర్ కాలనీ, సీతా మెమోరియల్ స్కూల్‌కి సంబంధించిన పత్రాలు గురించి నోటీసులు జారీ చేస్తూ వాటికి సంబంధించిన డాక్యుమెంట్స్ బ్లూ ప్రింట్ పూర్తి సమాచారాన్ని గ్రామ పంచాయతీకి ఏడు రోజుల్లోగా సమర్పించాలని అలాగే స్కూల్ బిల్డింగ్ కొలతలు తేడా ఉన్నందున కొలతలు కొలిచేందుకు గ్రామ పంచాయతీ అధికారులకు సహకరించాలని ఫ్యాక్టరీ యజమాన్యాన్ని కోరారు. ఇదంతా జరుగుతుండగానే పైరవీదారుల నుంచి అధికారులకు ఫోన్లు మొదలయ్యాయని అసలు ఎంక్వయిరీ పూర్తి సక్రమంగా జరుగుతుందా అన్న అనుమానం కలిగేలాగా ఉందని చింతలపాలెం ప్రజలు అంటున్నారు. నోటీసుకు సమాధానం వారం రోజుల్లో రాకపోతే నెక్స్ట నోటీస్ ఎప్పుడు? అది కూడా పైరవీ దారుల ఫోన్‌తో ఆగిపోయిందా? ఆగిపోయింది అర్థం కావట్లేదని ప్రజలు అంటున్నారు.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృూఎషి మొత్తం ప్రకృూఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృూఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

# యాదగిరి ఎన్నిక చెల్లదు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షునిగా మార్గం యాదగిరి ఎన్నుకున్నట్లు కొందరు పద్మశాలి కుల బాంధవులు పలు పేపర్లో ప్రకటన వేయించుకున్నారు. ఇది చెల్లనేరదు. రాష్ట్రం సంఘము నుండి గుర్తు పొందిన జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్ యాదగిరిగుట్టకు విచ్చేసి అందరి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గంమాది ఎవరు పడితే వారు పట్టణ పద్మశాలి సంఘఅధ్యక్షులు ఎన్నుకుంటే మరియు ప్రకటించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. కొందరు కుల బాంధవులు అఖిల భారత పద్మశాలి అనసత్రంలో ఉన్న ఐదు"కి" పోస్టులను చేజిక్కించుకోవాలని దురుద్దేశంతో కొత్త సంఘాలను పెడుతూ ఉన్నారు. కావున ఉన్న వారందరిపై సంఘ పరంగా చర్యలు తీసుకుంటామని కార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది. 2012 సంవత్సరంలో అప్పటి అధ్యక్షులు కార్యవర్గంలో ఏలాంటి తీర్మానం చేయకుండా సుమారు 253 గజాల సంఘ స్థలమును ఇతరులకు అమ్మడం జరిగింది ఇప్పుడు ఆ ఫ్లాట్ల విలువ సుమారు కోటీ రూపాయల పై మాటే కమిటీ హాల్ నిర్మాణం కొరకు సుమారు 23 లక్షల రూపాయలు నిధులు సమీకరించడం జరిగింది. నిధుల వినియోగంలో అవినీతి జరిగింది. కావున ఇతను పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు కాటబత్తిని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం రాజేష్, కోశాధికారి కోడూరి నరసింహా, ఉపాధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్వర్లు బడుగు మల్లేశం, గొర్ల గణేష్, మండల శ్రీనివాస్, గొర్లజ్యోతి, మూడ నరసింహ, కుసుమరాజు, మెరుగు మధుసూదన్, అంకం శ్రీనివాస్, భీమనపల్లి లక్ష్మీనారాయణ, మిరియాల కృష్ణ, గుండు నరేందర్, వెంట మార్కండేయులు, రుక్మోజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మాస శివరాత్రి ప్రత్యేక పూజలు, శ్రీ పార్వతీ రాజరాజేశ్వరి దేవాలయంలో 05/06/2024 బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా తూర్పుగూడెంలో అమ్మవారికి మామిడి పండ్ల పట్టి, పసుపు కుంకుమ పూజలు ఆలయ అర్చకులు యాస్ సూర్యం శ్రీవాణి ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. విజయలక్ష్మి.రాజన్న సేవా సమితి అధ్యక్షులు మురం శెట్టి శ్రీనివాస్, నాగరాణి తదితరులు వైశాఖ మాసం పూజలో పాల్గొన్నారు.

# ఘనంగా శివాలయములో శివపార్వతుల మాస కళ్యాణోత్సవం



మునుగోడు, మేజర్ న్యూస్ : మాస శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ శివ రామాలయంలో శివ పార్వతుల కళ్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందంతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నరసింహ గౌడ్, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్ చారి, సింగం గిరిధర్, ఐతగోనీ నర్సింహ, శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చా గెలిపించాను



**- భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్**

**మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో కలిసి**

**సీఎంనీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎంఎల్ఏ**

మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తానని సీఎం రేవంత్ రెడ్డికి మాట ఇచ్చా గెలిపించాను అని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించిన సందర్భంగా బుదవారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు.ఇచ్చిన మాట ప్రకారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ గెలిపించాడని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.అనంతరం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన అనుభవం ఉన్న నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాపై నమ్మకంతో నా నివాసానికి వచ్చి ఎన్నికల కార్యాచరణ పై సమీక్షించి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డీ గెలుపు బాధ్యతలను స్వయంగా అప్పుజెప్పరన్నారు.అదే నమ్మకంతో నేను భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఎంఎల్ఏలతో కలిసి సమన్వయంగా రాత్రింబవళ్ళు కష్ట పడి పని చేశానన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో భువనగిరి పార్లమెంటు నియోజవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగా రెడ్డి, ఆలేరు ఎంఎల్ఏ భీర్ల ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణను కాపాడాలి

**బెటాలియన్ కామెండెంట్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఎన్‌సిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటుగా నల్లగొండ పట్టణంలోని పౌరులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్సిసి 31 బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్ట్నెంట్ కల్నల్ అనుజ్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఒక్క పౌరుడిపై ఉన్నదని,పర్యావరణ పరిరక్షణ అనేది శతాబ్దాలుగా ప్రపంచంలోని ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఉద్భవించిందని మరియు మానవులకు ఎల్లప్పుడూ ముఖ్యమైనదనీ,అడవుల పెంపకం మరియు చెట్ల పెంపకం గ్లోబల్ వార్మింగ్, నేల కోత మొదలైనవాటిని తగ్గించడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించడంలో సహాయపడతాయనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎన్సిసి క్యాడేట్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని, ప్రకృతి, పర్యావరణం, జీవావరణ శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గౌరవించడానికి మరియు గుర్తించడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల మానవాళిపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉండే అవకాశం ఉన్నదని. దీనికి తక్షణ కర్తవ్యం గా ప్రతి పౌరుడు చెట్లు నాటి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సుబేదార్ మేజర్ ఎల్ మాధవరావు, ఎన్జీ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ చిలుముల సుధాకర్, అధికారులు చంకూర్ సింగ్, నాగఫణి, సంతోష్ పాల్గొన్నారు.

# ఎమ్.బి రాజన్న సర్వే నిజం

**– భారత్ ముదిరాజ్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ శాతం కాంగ్రెస్‌కి 10కి పైగా సీట్లు వస్తాయని దేశంలోని పెద్ద పెద్ద చాణిక్య అరా మస్తాన్ లాంటి సర్వేలు అంచనా వేసాయి.ఇక ఈ సర్వే చూసి అటు పెద్ద పెద్ద నాయకులు నిజమేనని ఏప్పటి లనే నమ్మకం తో నమ్మారు.వీటికి పోటీగా అతి చిన్న వయసులో పెద్ద మెదడు అనుభవలతో ఎంబీ రాజన్న పోల్ స్ట్రాటెజిస్ ఇండిపెండెంట్ సంస్థ ఫౌండర్ మర్రి భరత్ ముదిరాజ్ అసెంబ్లీ ఎలక్షన్‌లో పని చేసి నేడు పార్లమెంట్ ఎలక్షన్స్‌లో తన దైనా శైలిలో తెలంగాణ అంతటా సర్వేలు చేసి ప్రజల ముందు ఉంచారు పెద్ద పెద్ద నాయకులు అందరూ అందరి సర్వేలు ఇలా ఉంటే ఈ ఎంబీ రాజన్న సర్వేలు ఏంటి ఇలా ఉన్నాయి అసలు ఈ సర్వే ఎక్కడిది.?ఎవరు నమ్మలేరని.? అని అంటూ విమర్శలు గుప్పించారు. కానీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూస్తే.. ఆ సర్వే అంచనాలు నిజమయ్యేయని చెప్పొచ్చు. ప్రస్తుతం ఉన్న ట్రెండ్స్ బట్టి 17 స్థానాల్లో పోటీలో ఉండగా..ఎంబీ రాజన్న సర్వే లు మాత్రం తెలంగాణ రాష్టం అంతటా చర్చ నియంగా మారింది ఐ ఎన్ సికి -8 సీట్స్ వస్తాయి అని బీజేపీ -8సీట్స్ ఎంఐఎం 01- సీటు అని చెప్పడం జరిగింది వారి చెప్పిందే పూర్తిగా నిజమై రాష్టం అంతటా ఆధిక్యతను చూపిస్తోంది. దీంతో ప్రస్తుతం ఆయన గురించే సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది. 'ఎవరు బ్రో నువ్వు ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావు..' అంటూ కామెంట్స్ రూపంలో తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు నెటిజన్లు. నాకు ఈ సర్వేలకు ఎంతగానో సహాయాసహకారాలు అందించిన ప్రజాలకు పెద్దలకు మా సోషల్ మీడియా టీంకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని చెప్పడం జరిగింది.

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు

# '2' జాతీయ అవార్డులు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భారతరత్న సహకారి సమ్మాన్ ముంబాయి వారి ఆధ్వర్యంలో ఇటీవల జరిగినటువంటి జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలోవి భూదాన్‌పోచంపల్లి మండలానికి చెందిన పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు "2" జాతీయ అవార్డులు దక్కాయి. వీటిలో మొదటి అవార్డు బెస్ట్ యన్.సి.ఏ, రెండవది బెస్ట్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఇన్ తెలంగాణ. ఇట్టి అవార్డులను భారతరత్న సహకారి సమ్మాన్ చేతుల మీదుగా పోచంపల్లి బ్యాంక్ సిఇఓ సీత శ్రీనివాస్ కి అందజేశారు. బుధవారము అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు ఈ అవార్డులు రావడానికి కృషి చేసిన బ్యాంకు సిఇఓ మరియు బ్యాంక్ వైస్ చైరల్, డైరెక్టర్లు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఓ సీత శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కం అర్బన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ కుందూరు రఘువీర్‌కు శుభాకాంక్షలు

## తెలిపిన ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ నల్లగొండ ఎంపీగా విజయం సాధించడంతో ఎమ్మెల్యే పద్మావతి వారి కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దంపతులను ఆప్యాయంగా పలుకరించి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. కుందూరు జానారెడ్డి కుటుంబ సభ్యులకు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# టీడీపీ నాయకుల సంబరాలు

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించడంతో స్థానిక నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బాంబులు కాల్చారు. సంబరాల్లో టీడీపీ నాయకులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, గుళ్లపల్లి సురేష్, బయ్యా నారాయణ, కోడె వాసు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్ రెడ్డి, ముత్తవరపు కోటేశ్వరరావు, హరి, రామ్మోహన్, హబీబ్, కొత్త రాంబాబు, ముంద్ర రామారావు, ముంద్ర రవి, బాబా, రామయ్య, సహదేవ్, రాంబాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

# కొమరబండలో విజయోత్సవ ర్యాలీ

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జన సేన నాయకుడు పవన్ కళ్యాణ్ ఘన విజయం సాధించడంతో ఆయన అభిమానులు కొమరబండలో సంబరాలు చేశారు. మిఠాయిలు పంచారు. ర్యాలీ తీశారు. నాగ మహేష్, మనోజ్ కుమార్, నరేష్, కార్తీక్, వేణు, గోపి, శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు.



# కాపుగల్లులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ అత్యధిక మెజార్టీతో గెలవడం పట్ల కాపుగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి సూర్యం, కాసాని రామారావు, పి రమేష్, ముత్తవరపు వీరయ్య, కాసాని వీరబాబు పాల్గొన్నారు.


# బీజేపీకి ఓటు వేసినవారికి ధన్యవాదాలు

## రాష్ట్ర నాయకుడు డాక్టర్ అంజి యాదవ్




కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసినవారికి ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ అంజి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ పుంజుకుందన్నారు. అధికార పార్టీకి ధీటుగా 8 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడం హర్షణీయమన్నారు. నియోజకవర్గంలో బీజేపీ ఓటు బ్యాంక్ పెరిగిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బాంబులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. బాణాల సాయి శర్మ, బుర్ర నవీన్, రౌతు కళ్యాణ్, లచ్చు నాయక్, చింతకుంట్ల సతీష్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రఘు, సతీష్, రాజశేఖర్, వెంకన్న, యాకోబు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అల్పాహారం, పండ్లు అందజేత



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనగల రాధాకృష్ణ ఆశ్రమంలోని మానసిక వికలాంగులకు అల్పాహారం, పండ్లు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన నకిరికంటి కాంతామణి జన్మదినం సందర్భంగా ఆమె దాతృత్వంతో అల్పాహారం, పండ్లు అందించినట్లు ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు తెలిపారు. ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఎస్ ఎస్ రావు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జిల్లా గ్రంధాలయ అధికారి మధుసూదన్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ఃప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంధాలయంలో గ్రంధాలయ అధికారి టి.మధుసూదన్‌రెడ్డి మొక్కలు నాటి నీరు పోసారు. ఈ సందర్భంగా మాటలాడుతు పర్యావరణను సంరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలను నాటి,వాటిని పెద్ద చేసినప్పుడే,అది మన భాధ్యతగా చెప్పుకోవచ్చునని తెల్పారు.అదేవిదంగా ప్రతి ఒక్కరు నర్యావరణంను కాపాడినప్పుడే వచ్చే తరానికి మంచి భవిష్యత్‌ను అందించిన వారం అవుతామని తెల్పారుజీ మొక్కలు నాటే కార్యక్రమములో వెల్లంకి పురోషోత్తం రెడ్డి,టి.యాదగిరి స్వామి,డి.సురేష్,కావ్య,అఖీల్,సాయి తేజ తదితరులు పాల్గోన్నారు.

# ఎన్నికలలో ఆదరించిన ఓటర్లకు ధన్యవాదంలు

## – సిపిఎం ఎండీ జహంగీర్




భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు సిపిఎం పార్టీని ఆదరించినందుకు మరియు విరాళాలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదంలు అని పార్లమెంట్ అభ్యర్ధి ఎండీ జహంగీర్ తెల్పారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని సుందర్య భవనంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో మాటలాడుతు ఈ ఎన్నికలలో తమదే నైతిక విజయం అని అన్నారు. రాబోయో రోజులలో ప్రజలతో కలసి సమస్యల పరిష్కారం కోసం ఉత్యమాలను నిర్వహిస్తామని తెల్పారు.పార్లమెంట్ నియోజక వర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంనకై ఉద్యమాలను నిర్వహించి,ప్రజలకు తోడుగా ఉంటామని తెల్పారు.పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి నుండి గెలిచిన కాంగ్రేస్ అభ్యర్ధి ,రాష్ట్రం మరియు కేంద్రం నుండి నిధులను తీసుకు వచ్చి అబివృద్ది చేయాలని డిమాండ్ చేసారు.ఈనెల 15,16 తేదిలలో భువనగిరి పట్టణంలో రాజకీయ శిక్షణ తరగతులు ఉంటాయని తెల్పారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేష్,దాసరి పాండు,జిల్లా కమీటి సభ్యులు దయ్యాల నరసింహ,మాయ కృష్ణ,గడ్డం వెంకటేష్,నాయకులు లివుడియా రాజు తదితరులు పాల్గోన్నారు.

# కార్యకర్తను పరామార్శించిన ఎమ్మెల్యే




భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలో ప్రమాధ వశాత్తు గాయపడి హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రేస్ కార్యకర్త ఉజ్జేర్ అహ్మద్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పరామార్శించి, ఆసుపత్రి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు ఏ కాంగ్రేస్ కార్యకర్త ఆపదలో ఉన్న తాను ముందు ఉంటానని తెల్పారు.

## ఏ.పి.లో టి.డి.పి. కూటమి విజయదుంధుభి మ్రోగించినందుకు

# విజయోత్సవాలు జరుపుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

● టి.డి.పి. అభిమానులు-పార్టీ శ్రేణులు ● ప్రజాస్వామ్య పరిరక్షణకు మరోసారి శంఖారావం పూరించి నడుంబిగించిన తెలుగు జాతి ప్రజలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: లోక్‌సభ సాధారణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం జరిగిన ఓట్ల లేక్కింపులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు టి.డి.పి. కూటమికి భారీ మెజారిటీని అందించడంతో గ్రేటర్ హైదరా బాద్‌లో కార్పొరేట్ కంపెనీల్లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, టి.డి.పి. పార్టీ అభిమానులు,పార్టీ శ్రేణులు,జన సేనా పార్టీ అభిమానులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. యావత్తు భారతదేశం ఇక్కడి రాష్ట్ర ఎన్నికల ఫలితాలమీదే అధిక శ్రద్ధను కనబర్చించింది. ఈ ఎన్నికల్లో టి.డి.పి. కూటమికి రాష్ట్ర ప్రజలు పట్టంకడతారా!....లేక తిరిగి వై.ఎస్.ఆర్. పార్టీనే గెలిపిస్తారా!! అనే సందేహం రాష్ట్రంతోపాటు దేశం యావత్తు ఎంతో ఉత్కంఠంగా ఏదురుచూసింది. ఏట్టకేలకు ఎన్నికల ఫలితాలు టి.డి.పి. కూటమికి పట్టంకట్టి,యావత్ దేశ ప్రజలను ఎంతో ఆశ్చర్యంలో పడేశారు. ఎన్నికల అనంతరం కొన్ని పనికిమాలిని సర్వే సంస్థలు,కేవలం వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఇచ్చే తాయిలాలకు తలొగ్గి,ఈసారికూడ వై.ఎస్.ఆర్. సి.పి. పార్టీ ఘన విజయం సాధించి, మరోసారి వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోస్యం పలికారు. ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడంతో ఒక్కసారిగా సర్వే నిర్వహించిన సంస్థలు చెప్పిన సర్వేలన్ని తప్పు కావడంతో ఒక్కసారిగా వారు తమ ముఖాలను చాటేసుకున్నారు. ఏ.పి. సార్వత్రిక ఎన్నికల్లో టి.డి.పి. కూటమికి రాష్ట్ర ప్రజలు భారీ మెజారిటీని కట్టబెట్టిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో నివసించే ఏ.పి. రాష్ట్ర ప్రజలు,పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు,జన సేనాని పార్టీ అభిమానులు తమ కార్లమీద టి.డి.పి.,జనసేనా పార్టీల జెండాలను అమర్చి,రోడ్లమీద తిరుగుతూ పెద్ద ఏత్తున టి.డి.పి. కూటమి జిందాబాద్.... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసి, పలువురికి మిఠాయిలు పంచి విజయోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఐదేళ్ళ రావణాసుడి పాలన అంతం అయ్యిందని, నేడు టి.డి.పి. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అసలైన ప్రజా పాలనకు శంఖారావం పూరిస్తారని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. వై.ఎస్.ఆర్.సి.పి. పాలనకు రాష్ట్ర ప్రజలే సమాధిచేసి,టి.డి.పి. కూటమికి పట్టాభిషేకం చేశారు. ఆనాడు టి.డి.పి. పార్టీని స్థాపించిన నట సార్వభౌమ,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఆనాడు తెలుగు జాతి ప్రజలు ఏవిధంగా ఉత్సాహంతో ముందుకువచ్చి,టి.డి.పి.కి ఓటువేసి ఘన విజయం సాధించిపెట్టారో, అదే ఘట్టం ఈ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు ప్రజలు తమ సత్తాను చాటిచెప్పి,టి.డి.పి. కూటమికి బ్రహ్మరథం పట్టడం ఎంతో గర్వనీయం. టి.డి.పి. జాతీయ అధినేత నారా చంద్రబాబు నాయుడుమీద పగబట్టి,జైలుకు పంపించిన వై.ఎస్. జగన్ చేసిన పెద్ద తప్పువల్లనే, నేడు తెలుగు ప్రజలు టి.డి.పి. కూటమికి పట్టంకట్టి, వై.ఎస్. జగన్ పార్టీని ఓడించి,టి.డి.పి. కూటమికి బ్రహ్మరథంపట్టిన తెలుగు జాతి ప్రజలకు తమ పార్టీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు టి.డి.పి. కూటమి శ్రేణులు పేర్కొంటున్నారు. యావత్తు దేశంలో వైస్.ఎస్. జగన్ చేపట్టిన పాలనపట్ల ఎంతో పాలనపట్ల తెలుగు రాష్ట్ర పరువు,ప్రతిష్టలను భంగంకలిగేవి ధంగా వ్యవహారించిన వై.ఎస్. జగన్,నియంత, అవినీతి,గూండాయిజం పాలనకు తెలుగు ప్రజలందరు సమిష్టిగాకల్సి,అంతం పలికి, రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి బ్రహ్మరథంపట్టి, పోయిన రాష్ట్ర ప్రతిష్టను తిరిగి నిలబెట్టడం ఎంతో గర్వనీయమని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు,ప్రజాస్వామ్యవాదులు,యువత,నిరుద్యోగులు,వివిధ పార్టీల ప్రతినిధులు,ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సృష్టించిన ప్రజాస్వామ్య సునామిలో వై.ఎస్. ఆర్.సి.పి. పార్టీ కొట్టుకుని పోయింది. ఏది ఏమైనప్పటికి నేడు ఆనాటి పాటను అక్షరాల నిజం చేశారు ఏ.పి.రాష్ట్ర ప్రజలు "చెయ్యి ఎత్తి జైకొట్టు తెలుగోడా.... గతమెంతో ఘన కీర్తి కలవోడా.. ..అంటూ నడుంబిగించి, అవినీతి, నియంత పాలనకు అంతంపలికి ప్రజాస్వామ్యానికి పట్టంకట్టారు. తెలుగు రాష్ట్ర ప్రజలు మరోసారి గళం ఎత్తి, నడుంబిగించి,వై.ఎస్. జగన్ నియంత పాలనకు అంతం పలికి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారు.

## రాందేవ్ రావు హాస్పిటల్‌కు ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్ అవార్డును అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం




కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ భవన్ లో ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంట్ పర్ఫామెన్స్ అవార్డును హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే గతంలో బెస్ట్ హాస్పిటల్ అవార్డు తోపాటు అనేక రకమైన పలు అవార్డులను రాందేవ్ రావు హాస్పిటల్ అందుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రైవేటు హాస్పటల్ కు మాత్రమే ఈ గుర్తింపు ఉందన్నారు. హైదరాబాదులోని రాందేవ్ హాస్పిటల్ మాత్రమే అవార్డు వచ్చిందని ఈ అవార్డును హాస్పిటల్ ఆయాలు, వార్డు బాయ్ లకు అంకితం చేస్తున్నట్లు హాస్పిటల్ యాజమాన్యం విశ్రందేవరావు, మీరా రావు, ప్రవీణ్ రెడ్డి, అపర్ణ రావు తెలిపారు. గతంలో 2022లో బెస్ట్ ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న హాస్పిటల్ గా గుర్తింపు లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నాసా, నర్సింగ్ ఎక్సెన్స్ అవార్డును హాస్పిటల్ అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే కమలాకర్ మాట్లాడుతూ సేవలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఇంకా అభివృఎద్ధి కార్యక్రమాలను గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స విభాగాలను ప్రారంభించాలని అన్నారు. ఈ అవార్డు గ్రీన్ ఛాంపియన్ అవార్డు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కేటగిరిలో ప్రధానం చేసినట్టుగా తెలంగాణలో రెండు హాస్పిటల్స్ కి మాత్రమే ప్రధానం చేసినట్టుగా హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ యోబు తెలిపారు. ఈ అవార్డు రావడం తమకెంతో ఆనందంగా ఉందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

### జ్యోతిష్య శాస్త్రంతో అద్భుతంగా రాజకీయ భవిష్యత్తు,ఎన్నికల ఫలితాలు ముందే తెలిపే వీలుంది-ఆచార్య రాఘవేంద్ర ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు



సోమాజిగూడ /మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో చెప్పబడే జ్యోతిష్య శాస్త్రానికి అత్యంత ఆదరణ ఉంది అని అదే జ్యోతిష్య శాస్త్రాన్ని మనసా,వాచా, కర్మణా నమ్మి వంశపార్యపరంగా తమ పూర్వీకులు, ఎంతోమంది జ్యోతిష్య శాస్త్ర నిపుణుల దగ్గర, పండితుల దగ్గర శిష్యరికం చేసి జ్యోతిష్య శాస్త్రంతో రాజకీయ నాయకుల రాజకీయ భవిష్యత్తు, ఎన్నికల ఫలితాలు, రాజకీయ నాయకుల పాలనలో ప్రజా శ్రేయస్సు ఏ విధంగా ఉండబోతుందో కచ్చితంగా చెప్పే ఎంతో నమ్మకమైన పద్ధతులు ఉన్నాయని, అలాంటి వాటిని ఆచరిస్తూ,నమ్మి 2014 నుండి జ్యోతిష్య శాస్త్రంతో రాజకీయ ఎన్నికల ఫలితాలు చెప్పడంలో తాను కచ్చితత్వంతో విజయం సాధిస్తున్నానని ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు ఆచార్య రాఘవేంద్ర తెలియజేశారు. ఇప్పటివరకు తాను కర్ణాటక, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్,చత్తీస్గడ్ ఉత్తరాఖండ్,వెస్ట్ బెంగాల్, తమిళనాడు,ఒరిస్సా,జార్ఖండ్, యూపీ రాష్ట్రాలకు గాను చేసిన ప్రతి ఒక్క జోస్యం నిజమయ్యాయని, 2023లో జరిగిన తెలంగాణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుంది అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, 2024లో ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఎన్నికలలో కూటమి అధికారంలోకి వస్తుంది అని, వైయస్సార్సీపి జగన్ పార్టీలో పనిచేసిన మంత్రులలో దాదావు 70శాతం మంది మంత్రులు ఓడిపోతారని చెప్పిన ప్రతి ఒక్క వ్యాఖ్య నిజంగా ఫలించింది అని, దీనికోసం తాను గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నియోజకవర్గం లో ప్రజలు,నాయకులతో కలిసి, మాట్లాడి సమాచారాన్ని సేకరించి,విశ్లేషించి జ్యోతిష్య శాస్త్రాన్ని మేలవించి ఫలితాలను కచ్చితంగా రాబట్టగలిగానని తెలిపారు. దీన్ని బట్టి జ్యోతిష్య శాస్త్రం తో అద్భుతాలు సాధించవచ్చు అని దానివల్ల కచ్చితంగా పొలిటికల్ ఎనాలిసిస్ అనేది చేయవచ్చుననేది నిజమైందని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు గెలవడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా విజయోత్సవాలను జరువుకుంటున్నారు. కాగా బుధవారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే నోటీస్ విడుదల



కాప్రా,మేజర్ న్యూస్.. ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూనిఫామ్ బుక్స్, టై,బెల్టు అమ్మొదని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీఈవో నోటీస్ ప్రకటనకే పరిమితం కాకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో దోపిడిని అరికట్టడం కోసం సక్రమంగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల్లో బుక్స్,యూనిఫార్మ్స్,టై, బెల్టు అమ్మొద్దని విద్య అధికారి విజయ కుమారి విడుదల చేసిన నోటీస్ . అన్ని ప్రైవేట్ కార్పొరేటు సీబీఎస్సీ విద్యాసంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వ అధికారి డీఈవో విజయ కుమారి గారి ప్రకటన పేపర్ పరిమితం కాకుండా అన్ని విద్యాసంస్థలు కట్టడి చేయడం కోసం విద్య అధికారులు పర్యవేక్షణ చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా కోరుతున్నదని అన్నారు. కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పట్టించుకోకుండా అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు



కాప్రా, మేజర్ న్యూస్. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా టిటిడిపి నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో, వివేకానంద నగర్ కాలనీలో టిడిపి జిల్లా కార్యదర్శి, కాంటెస్టెంట్ కార్పొరేటర్ రుదగ్రోని రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి రాములు యాదవ్,కె ప్రేం కుమార్ గౌడ్,కాసుల నందం గౌడ్,రాగీరు నాథం గౌడ్,ఆర్ వెంకటేష్ గౌడ్,సత్యం యాదవ్,కె కృష్ణారావు,కొండ జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్,పి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, ఉత్తిష్ట తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.. నరేంద్ర మోడీ భారత ప్రధానమంత్రి గా కాబోతున్న సందర్భంగా, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని చర్లపల్లి డివిజన్ బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ నాథం, చల్ల ప్రభాకర్, కాసుల సురేందర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గణేష్ గౌడ్,నందు తదితరులు పాల్గొన్నారు



ఆంజనేయ నగర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలకారణ లు జరిగాయి. ఆర్. నరసింహ గౌడ్, తులసమ్మ ల 60వ పెళ్లి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాండు గౌడ్, డివిజన్ వార్డు మెంబర్ సీహెచ్ ప్రభాకర్ గౌడ్, సత్యనారాయణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- పర్యావరణ పరిరక్షణ కోసం సీనియర్ సిటిజన్స్ ర్యాలీ
- ప్లాస్టిక్,చెత్త రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలంటూ వినతి
- నేల తల్లిని కాలుష్యం నుండి కాపాడుకుందాం అంటు ప్రమాణం
- చేయించిన పర్యావరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్







వనస్థలిపురం,మేజర్న్యూస్ః ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, జాగృతి అభ్యుదయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వనస్థలిపురంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం పోస్ట్ ఆఫీస్ నుండి హుడా కాంప్లెక్స్ మీదుగా యోగా సెంటర్ వరకు ప్ల కార్డులతో పర్యావరణ పరిరక్షణ నినాదాలతో నడక ర్యాలీ నిర్వహించిన అనంతరం వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.నరసింహారావు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మాధవరావు సభాధ్యత వహించగా నేడు అత్యంత కాలుష్య కారకాలైన ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణం నిలిపి వేసి ప్రత్యామ్నాయ ఉత్పత్తులైన తిరిగి వాడుకునే జ్యూట్ లేదా వస్త్ర సంచులను, స్టీల్ కట్లరీని వినియో గించాల్సిన అవసరం తప్పని సరి చేయాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్, చెత్త రీ సైక్లింగ్ యూనిట్లను ప్రభుత్వం డివిజన్, నియోజకవర్గాల వారిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గణనీయంగా పెరిగిన వాహనాలు, భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా రోడ్ల ఆక్రమణల కారణంగా చెట్లు పెంచేందుకు స్థలం ఉండడం లేదని, రోడ్ల ప్రక్కన ఉండే కొద్ది పాటి స్థలంలో కూడా పరిశుభ్రత పేరుతో అసలు నేలను మిగల్చకుండా కాంక్రీట్ చేసేయడం వలన భూమిలోకి వర్షపు నీరు ఇంకే అవకాశం లేకుండా పోతుందని, తద్వారా భూగర్భ జలాలు అడుగంటి నీటి సంక్షోభం ఎదుర్కొవాల్సిన దుస్థితి దాపురించింది అని సమావేశంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. వీటన్నింటికి పరిష్కారంగా ఒకరి మీద ఒకరు నెపం వేసుకుంటూ నిందలు మోపుతూ కాలయాపన చేయకుండా ప్రభుత్వం, ప్రజలు, అధికారులు సమన్వ యంతో కలిసి కాలుష్య పరిష్కారాలకు ప్రత్యక్ష కార్యాచ రణకు నడుం బిగిం చాలని లేదంటే ప్రకృతితో పాటు భవిష్యత్ తరాల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. కార్యక్ర మంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి. రామిరెడ్డి, కె. రాంప్రసాద్, కె. కృష్ణారెడ్డి, అశోక్‌రాజు, సాంబశివరావు, ప్రతాపరెడ్డి, సెం ట్రల్ ఫిలం సెన్సార్ బోర్డు సభ్యులు పెంటపాటి కృష్ణా దిశేషు, డా. డి. వెంకటేశ్వర్లు, డా. సిరిపుర పు అప్పా రావు, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్, పర్యావ వరణ ప్రేమికుడు భావన శ్రీనివాస్, సభ్యులు శ్రీరం గనాద్, యాదా రామలింగేశ్వర్‌రావు, అర్జున్, గుద్దేటి నరసిం హులు, ఓబులేష్ యాదవ్, కొండవీటి రాజేం దర్ రేడ్డి, గంజి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆకుపచ్చని తెలంగాణను అందించి బంగారు భవిష్యత్తును అందిద్దాం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరం మొక్కలు నాటి, ఆకుపచ్చని తెలంగాణను నిర్మించి భావితరాలకు బంగారు భవిష్యత్తును అందిద్దామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కే.ఎస్.ఆర్ మాట్లాడుతూ చెట్లు మనకి చాలా విధాలుగా ఉపయోగపడుతున్నాయని, ప్రధానంగా మనకి ప్రాణ వాయువుని ఇస్తున్నాయని, అలాంటి చెట్లని నరికివేసి, పర్యావరణానికి, మానవులతో పాటూ వివిధ జీవుల జీవనానికి హాని కలిగిస్తున్నారని అన్నారు. అలా చేయటం వల్లనే వేసవి కాలం ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి, ప్రజలు వడదెబ్బలకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని.. ప్రతీ ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటాలని, జీవన శైలిని మెరుగుపరిచే మార్పు ఎలాంటిదైనా మనతోనే మొదలవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్, లింగాల గంగాధర్, పి.ప్రభాకర్ రెడ్డి, ఎన్.బాలకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, సర్ల లక్ష్మణ్, శివనాగరాజు యాదవ్, మురళీచారి, కోటేశ్వరమ్మ, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి 'మనిషి' జీవితంలో ఉండే 'ప్రకృతి,సృష్టి'ని మథించిన కవి 'నారా కృష్ణమూర్తి'

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రాంనగర్‌కు చెందిన నార కృష్ణమూర్తి రచించిన 'సృష్టి-ప్రకృతి-మనిషి' కవితాసంపుటి ని వెలువరించారు. సౌజన్యమూర్తి తాల్లనిరంజన్‌గౌడ్‌కు ఈ పుస్తకాన్ని కవి అంకితమిచ్చారు. 92కవితలు200పేజీల్లో కవితాపుష్పాలు పరచుకున్నాయి.'సృష్టి,ప్రకృతి, మనిషి ఈ చక్రం సాగుతూనే ఉంటుంది కాలంతో పాటు' అని కవి తాత్వికంగా వివరించడం ఈ కవిత్వంలో మెరుపుగా చెప్పవచ్చు(పే12).ప్రకృతిని కాపాడుకోవాలని,అద్భుతమైన ఈ సృష్టి నిర్మాణం పట్ల విస్మయం చెందుతున్నాడు ఈ కవి. మనిషి ఈ సృష్టిలోని ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ సాధ్యమనే నీతి ఈ కవిత్వం నిండా ఉంది.మనిషి నైతికప్రవర్తన సభ్యత,సంస్కారాలతోనే నిరంతర కృసితోనే అదృష్టాన్ని తలపు తట్టువచ్చుననే జీవనసారాన్ని కవి అదృష్టం -అనే కవితలో వివరించారు(పే32)ఆశయాల సాధనలో ఆలాపనల్ని ఆపేయాలి నీవనుకున్న గమ్యానికి నిలకడగా సాగిపోవాలి(పే40)-అనేజీవన సత్యాన్ని వివరించారు కవి నారా. మనిషి ఆశలు, కోరికలనే ఆలాపనలో చిక్కుకోవద్దని, బతుకుని చీకటి చేసుకోవద్దని కవి హెచ్చరిస్తున్నాడు. కల్లోలపు కలలను మరిచి నీ మనసున వెన్నెల నింపు నిర్భాగ్యుల జీవనశైలికి నువ్వే ఒక ప్రమిదగ మిగులు(పే80).జీవితాన్ని కాచి వడపోసి, జీవనసంద్రాన్ని మథించి కవి ఈ కవిత్వాన్ని మనకు అందించారు.



ఎంతో తపనతో , ఆవేదనతో సత్యాన్ని చెప్పాలనే కవి తాపత్రయం మనల్ని కట్టిపడేస్తుంది. పట్టుదల లేనిదే ప్రగతి లేదనే సత్యాన్ని కవి సందేశమిస్తున్నాడు (పే101).కవి ఈ కవిత్వాన్ని ఆర్ద్రతతో ముగింపు పలుకుతున్నాడు. జీవితపయనంలో ఏరుకున్న సత్యాలని కవి తన జీవిత చరమాంకం వరకు సలహాలుగా చెబుతూనే ఉన్నాడు. తాత్తికవమైన చివరి దశలో అక్షరాల మరణశయ్యపై కవి కన్నుమూసినా తెరిచే ఉంటాయని,కళ్ళలోక వితాక్ష రాలు కదుతులుతూనే ఉంటాయని ..నేను వెళ్ళిపోతున్నాను ఇక్కడే మరణిస్తాను. ఈ అక్షరాల నడుమే కన్నుమూస్తాను -అని కవి చివరి వాక్యం రాయగానే మనసు దుఃఖంతో మూగబోతుంది ఇది నిజం!. ఇదే సృష్టి,మనిషి.ప్రకృతి..ఇది అందరిజీవితంలో పరిచయం ఉండేదే అనే నిజాన్ని కవి తేటతెల్లం చేసాడు!

# మియాపూర్‌లో దారుణం.. కుక్కల దాడిలో ఆరేండ్ల బాలుడు మృతి

మియాపూర్,మేజర్ న్యూస్ : వీధి కుక్కల దాడిలో మరో చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. శేరిలింగంపల్లి మియాపూర్ మక్తా మహబూబ్ పేట్లో ఈ ఘటన చోటుచేసుకుంది. భిక్షాటన చేస్తూ మక్తా మహబూబ్ పేట్లో ఉంటున్న కుటుంబానికి చెందిన సాత్విక్ (6) ఏళ్ల బాలుడు ఆడుకుంటూ గత రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి కనబడకుండా పోయాడు. బాలుడి కుటుంబ సభ్యులు రాత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించిన ఆచూకీ లభించలేదు.బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృాఎతదేహం లభ్యం అయింది. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు బాలుడి ఒంటిపై కుక్కలు దాడి చేసిన కాట్లను గుర్తించారు. పక్కనే డంపింగ్ యార్డ్ కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉన్నాయని, వీధి కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, సాత్విక్ను కూడా కుక్కలు దాడి చేసి చంపి ఉంటాయని తెలిపారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వారాసిగూడా చౌరస్తాలో బీజేపీ సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి ఏర్పడబోతున్న సందర్భంగా అదేవిధంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిగా కిషన్‌రెడ్డి, గెలుపొందిన సందర్భంగా వారాసిగూడ చౌరస్తాలో మిఠాయిలు పంచి పెడుతూ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ మాజీ కార్పొరేటర్ పి. స్వరూప గౌడ్. ఈ కార్యక్రమంలోఅజయ్, సతీష్ రాజ్, వేణుగోపాల్, ప్రసాద్, లక్ష్మణ్, జగత్ సేన్, శేఖర్, తదితర బీజేపీ నాయకులు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ గెలుపుపట్ల విజయోత్సవాలు జరుపుకున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థి,పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఐదోసారికూడ భారీ మెజారిటీతో గెలుపొందడంపట్ల మంగళవారం మాసబ్ట్యాంక్‌వద్ద కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్వాన్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థికి మొత్తం 1,08,509 ఓట్లు లభించాయని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తెలిపారు. బి.జె.పి. పార్టీకి కేవలం 59,722 ఓట్లు,కాంగ్రెస్ పార్టీకి 11,604 ఓట్లు,బి.ఆర్.ఎస్.కు 3671 ఓట్లు వచ్చాయని,కార్వాన్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి 48,786 ఓట్ల భారీ మెజారిటీ లభించిందన్నారు.



జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ శ్రీమతి ఆమ్రపాలి ఐఏఎస్ , హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శెట్టి ,ఐఎఫ్ఎస్సి , హెచ్ఎండిఏ ఇంజనీరింగ్ చీప్ పరంజ్యోతి, అర్బన్ ఫారెస్ట్ ఏడి విశ్వ ప్రసాద్ లతో సంజీవయ్య పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ మేనేజర్ శ్రీమతి అమృాఎత పాల్గొన్నారు. **(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**

సూర్య



# కేకు కట్ చేసి అన్నదానం చేసిన టీడీపీ నాయకుడు

## నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజార్టీతో గెలుపొందినందుకు నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు నల్గొండ రైల్వే స్టేషన్‌లో కేక్ కటింగ్, 100 మందికి అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి రథసారధి నారా చంద్రబాబు నాయుడు గారు జనసేన, కూటమి కృషితో అధికారం చేపట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జగన్ నియంత పాలనను అంతమొందిచడం జరిగింది అన్నారు. యువ నేత నారా లోకేష్ బాబు పాదయాత్రలో ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని ప్రజా యాత్రలో చేసిన వాగ్ధానాలను రాబోయే రోజుల్లో టిడిపి చేపట్టుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో కూడా ఎన్‌డిఏ కూటమితో కలిసి తెలుగుప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తారని వారు అన్నారు. ఆంధ్రప్ర దేశ్ ప్రజలు, యూవత చంద్రబాబు నాయుడు పై పెట్టుకున్న ఆశలకు బంగారు బాటలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ అధికారప్రతినిధీ కూరెళ్ల విజయ్ కుమార్, పాలడుగు



నాగరాజు, గోగుల నాగరాజు, దాడి మధుసూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, కాంచనపల్లి క్రాంతికుమార్, అండెం తిరుపతయ్య, భాస్కర్, ప్రభాకర్, రవి నాయక్, అజ్మీరా పెదబాబు, అజ్మీరా ఠాగూర్, ధనవత్ శ్రీను నాయక్,లక్ష్మి, భూక్యా శారద పాల్గొన్నారు.

# చామల కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొంది భువనగిరి ఎంపీగా ఎన్నికై న సందర్భంగా బుధవారం స్త్రీశిశు సంక్షేమ స్థాయి సంఘం జిల్లా చైర్మన్, స్థానిక జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డి హైదరాబాద్‌లోని నూతన ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని ఎంపీని ఆమె కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారగోని మహేష్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షుడు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,కాసుల అజయ్ గౌడ్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలే నా బలము నా బలగం

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం ప్రజలే నా బలము, నా బలగము అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు మొదలైనాటి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడి దేవరకొండ నియోజకవర్గం నుంచి 59000 వేలు అఖండ మెజారిటీ వచ్చేలా కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే అన్నారు.



## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న

# పట్టించుకోని అధికారులు

### – సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారని మండల సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య అన్నారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాటలాడుతు మండల పరిదిలోని ముల్కలపల్లి గ్రామంలోని 33I8 సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిని కొంత మంది అధికారులు, దళారులు కలిసి భూమిని అమ్ముతున్నారని, అట్టి భూమిలో తెలియక కొంత మంది ఇండ్లు నిర్మించుకుంటున్నారని, అట్టి విషయంను గత వారం క్రితం ఎంఆర్ఓ కార్యలయంనకు పోయి తెల్పిన నేటికి ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెల్పారు. అట్టి భూమి పేదలకు చెందాల్సి ఉండగా, పేదలకు అన్యాయం జరుగుతుందని తెల్పారు. రెవిన్యూ అధికారులు కూడ స్పందించడం లేదని ఆవేదన వ్యక్త పరిచినారు. నిరుపేదలకు దక్కాల్సిన అట్టి భూమిని అధికారు మరియు దళారులు కలసి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారని, ఆకనైన ఆపకపోతే నిరుపేదలతో కలసి జిల్లా కలెక్టర్‌ను కలసి వినతి పత్రం ఇస్తామని తెల్పారు. అట్టి భూమి అర్హులైన నిరుపేదలకు పంచాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు.

# శాంతినికేతన్ స్కూల్లో అడ్మిషన్లు ప్రారంభం

### జిపిఏ 10/10 సాధించిన ఏకైక పాఠశాల శాంతినికేతన్ స్కూల్

### కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ బోదాసు శ్రీనివాస్








చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్ సాగర్ హైవే పై ఉన్న శాంతినికేతన్ హైస్కూల్లో ఇద్దరు విద్యార్థులు 10/10 సాధించిన మండలంలో ఏకైక స్కూల్ శాంతినికేతన్ స్కూల్ అని స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ బోదాసు. శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు జిపిఏ సాధిస్తున్నట్టు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులకు తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం తమ స్కూలు అభివృద్ధికి సహకరిస్తున్న పాఠశాల అధ్యాపకులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం ఐఐటి అండ్ నీట్ ఫౌండేషన్, ఒలంపియాడ్ ఫర్ ప్రైమరీ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. గత సంవత్సరము సైన్స్ ఫెయిర్ మాదిరిగానే ఇంగ్లీష్ ఫెయిర్ లాంగ్వేజ్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందినట్టు వారు తెలిపారు. ఇలాంటి ఫేర్వెర్ ప్రోగ్రాం చేయడం మన నల్గొండ జిల్లాలో మొదటిది అని ఆయన అన్నారు. అదేవిధంగా 2024 .25 సంవత్సరం అడ్మిషన్ ప్రారంభమైనట్టు వారు తెలిపారు. స్కూల్ ఫోన్ నెంబర్లు 9951102007, 9963250035.

# చామలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పులిగిల్ల బాలయ్య



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచినందుకు టిపిసిసి కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు బుధవారం హైదరాబాద్ చామల నివాసంలో ఎంపీకి అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్చాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చాలా కష్టపడి భారీ మెజారిటీ కొరకు కృషి చేసినందుకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల ఉపాధ్యక్షుడు చుక్క స్వామి వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల ఏసోబు తదితరులు పాల్గొన్నారు.